కాలనీల అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్

ఆర్కే పురం, మార్చి 16 : వెంకటేశ్వర కాలనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ తెలిపారు. ఆదివారం వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కార్పొరేటర్ బ్రేక్‌ఫాస్ట్ చేసి కాలనీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నిరంతరం కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

బధిర జంటకు వివాహం

వివాహంలో పాల్గొన్న రూపాయి ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్ కుమార్

సైదాబాద్ మార్చి 16: రూపాయికే లగ్గం.. రూపాయే కట్నం.. పట్నంలో అనే నినాదం తో రూపాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బధిర (మూగ, చెవిటి వధూవరులు) నిరు పేద జంటకు ఆదర్శ వివాహం ఘనంగా జరిపించారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్బిహెచ్‌గడ్డి అన్నారం–2 కాలనీ శ్రీనివాస కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన వివాహం అత్యంత వైభవంగా కొనసాగింది. లావణ్య, హరినాథ్‌లు పుట్టుకతోనే (మూగ, చెవిటి) బధిరులు. వీరి వివాహాన్ని హిందూ సంప్రదాయ పద్ధతిలో పురోహితులు వేదమంత్రాలతో ఎంతో ఘనంగా జరిపించారు .ఈ వివాహానికి పెద్ద ఎత్తున బధిరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రూపాయి ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్ కుమార్, అరుణ,జగిని ఫర్నిచర్స్ అధినేత జగిని శ్రీనివాస్, యడవెల్లి బాలరాజు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కొప్పుల దీపక్, పెద్ది శంకర్ గౌడ్,మాడ్లూరి లక్ష్మణ్, కుంచం నర్సింహరావు, పి. వి. రమణయ్య, కొండూరి సురేశ్‌కుమార్, అగర్వాల్ విజయ్‌కుమార్, నీలా వెంకటేశ్, సురేశ్ బాలరాజు, శ్రీధర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

- కొట్లాడి నిధులు తీసుకువస్తా
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు ,మార్చి 16: నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. టీఎస్ఐఐసీ నిధుల నుంచి కందుకూరు గ్రామం నుంచి ఫార్మాసిటీ రోడ్డు వరకు రోడ్డు వసతి కోసం మంజూరు చేసిన నిధులు సరిపోవడం లేదని మరిన్ని నిధులు మంజూరు చేయాలని ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సూరసాని రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు .రాజకీయాల కతీతంగా పనిచేస్తున్నానని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకువస్తానని తెలిపారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు .రోడ్డు కోసం బీఆర్ఎస్ పార్టీ హయాంలో నిధులు మంజూరు చేశానని, రోడ్డు పూర్తి కావడానికి కావాల్సిన నిధులను మంజూరు చేస్తానని వివరించారు. కేసీఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశాను తనపై నమ్మకం ఉంచి తిరిగి గెలిపించిన ప్రజలకు కావలసిన సదుపాయాలను కల్పిస్తానని పేర్కొన్నారు. ఎన్నికల వరకు రాజకీయాలు తప్ప ఎన్నికల అనంతరం రాజకీయాలు చేయవద్దని ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎలిమినేడుకు రోడ్డు సౌకర్యం కల్పించాలి...

మండల పరిధిలోని కొలను గూడ గ్రామం నుంచి ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్ల గణేశ్, గొరికల బీరప్ప, బండ వేణు, మస్కు మహేశ్ కలిసి సబితా ఇంద్రారెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు. రెండు గ్రామాల ప్రజల సౌకర్యార్థం ఈ రోడ్డు వసతి కల్పిస్తే దూరం తగ్గుతుందని అందుకోసం రోడ్డును నిర్మించడానికి కృషి చేయాలని వారు కోరడంతో వెంటనే ఆమె ఏఈ తో మాట్లాడి రోడ్డు నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు..

గ్రీన్స్ కాలనీలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

ఆర్కే పురం, మార్చి 16 : ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ లో అభ్యుదయ మహిళా మండలి అసోసియేషన్ అధ్యక్షురాలు పుష్పలత రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలమే మహిళ అని, మహిళలేనిదే మానవ మనుగడ లేదని అన్నారు. లింగ సమానత్వం గల సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలని అన్నారు. నేటి మహిళా అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తామని, పేదవారిని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ – డా. అర్చన రెడ్డి, ట్రెజరర్ కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, విజయలక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

GODOWN / CNF SPACE REQUIRED
Godown/CNF Space Required 1000 Sq.Ft. for Fertilizer Storage in Autonagar, Hyderabad. Interested Parties please Contact:
Ph: 7888044272

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ శ్రవణ్‌ను సన్మానిస్తున్న విశ్వకర్మ మనుమయ సంఘం, స్వర్ణ సంఘం నాయకులు

చంపాపేట, మార్చి 16: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన రాజకీయ నేత విశ్వకర్మ, స్వర్ణకార ఉమ్మడి సామాజికవర్గాల ముద్దుబిడ్డ దాసోజు శ్రవణ్ కుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా నియమించిన సందర్భంగా, విశ్వకర్మ మనుమయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి నేతృత్వంలో ఇరు సంఘాల నాయకులు ఆదివారం శ్రవణ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపినట్లు కృష్ణమాచారి తెలిపారు. రాష్ట్రంలోని కమ్మరి , వడ్రంగి సంఘాల తరపున, వారి సాధారణ సామాజిక తరగతుల రాజకీయ విశ్లేషకుడు దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు, కోశాధికారి గండాల శ్రీనివాస్‌చారి, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ముకురోజు పారిపూర్ చారి, రాష్ట్ర కార్యదర్శి మురుముళ్ల బ్రహ్మచారి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పుల్లోజు అశోక్ చారి, ఉపాధ్యక్షుడు కమ్మరి లక్ష్మీనారాయణ, సహాయ కోశాధికారి వడ్ల బ్రహ్మచారి, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు చాగౌరి చాగౌరి మల్లేశ్, ఎర్రవెల్లి సదానంద చారి, కామారెడ్డి లింగా చారి, వాసు, ముని, రాయండి చంద్రయ్య చారి, శివ కుమార్, సాయి, బలరాం, ఉప్పల్లా చారి, సింగోజు పాపయ్య చారి, వజ్రం సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

కరాటే గ్రేడింగ్‌లో చిన్నారుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన చిన్నారులు

చంపాపేట, మార్చి 16: ఎల్బీనగర్‌లో రాజా నాయక్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన కరాటే గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన ఇండియా అండర్ 19 ప్రధాన కోచ్ రాజా నాయక్ ప్రముఖ గేయ రచయిత సురేశ్ కడారి చేతుల మీదుగా బెల్ట్‌లు, ట్రోఫీ అందుకున్నారు వీరిలో ఎల్. ప్రణవ్ ఆర్ శ్రీ కీర్తి, ఎస్ అర్జున్ బ్రౌన్ బెల్ట్ అందుకున్నారు ఈ సందర్భంగా వచ్చే నెల 25 నుంచి కరాటే సమ్మర్ క్యాంపులు ప్రారంభమవుతాయని తెలిపారు. అమ్మాయిలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు రాజా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోచ్ కిశోర్, ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హరిపురి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

ఆర్కేపురం, మార్చి 16 : ఆర్కే పురం డివిజన్ హరిపురి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెద్ది శ్రీనివాసులు గుప్తా, ప్రధాన కార్యదర్శిగా నోముల మురళి, కోశాధికారిగా ప్రభాకర్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా దుబ్బ అనిల్ కుమార్ గుప్తా, అల్వాల శ్రీధర రావు, మరం యాది రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాళ్లపల్లి వంశీ గుప్తా, శ్రీనివాసరావు ,లింగయ్య , కల్చరల్ సెక్రటరీగా యాదగిరి ,సత్తిరెడ్డి, శశిధర్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ హరిపురి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కమిటీ సభ్యులతో కలిసి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా రోడ్డు నంబర్ వన్ లో ఉన్న వాటర్ డ్రైనేజీ సమస్యను కాలనీలో ఉన్న ఏ సమస్యలనైనా తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తానని చెప్పారు. ఎన్నికల అధికారిగా శ్రీ రంగాచార్యులు వ్యవహరించారు. తమ ఎన్నికకు సహకరించిన కాలనీవాసులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఆకుల కృష్ణ మూర్తి, తాడేపల్లి వెంకటేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శేఖర్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

జయంతి సభలో పాల్గొన్న దయానందరావు, రమేశ్

సైదాబాద్, మార్చి 16 : బహుజన సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రాత్రి సైదాబాద్ కాలనీలోని సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్మారక భవనంలో కాన్షీరాం జయంతి వేడుకల సభను నిర్వహించారు. బీఎస్పీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ దాగిళ్ల దయానందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు మావి రాజ్యం మీదా.. అనే నినాదంతో అగ్రకుల రాజ్యాధికారానికి తూట్లు పొడిచిన మహోత్తర నేత కాన్షీరామ్ అని ఆయన కొనియాడారు. కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అని లక్ష్యంతో పనిచేసిన కాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకొని పోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం..వ్యక్తి అరెస్టు

బడంగ్‌పేట్, మార్చి 16 : ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని యువకుడు మోసం చేసిన ఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నాగరాజు కథనం ప్రకారం .. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన పూర్ణేశ్వర్ రెడ్డి అలియాస్ లడ్డు అనే యువకుడు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. మీర్‌పేట్ కు చెందిన ఓ అమ్మాయితో పరిచయమై ప్రేమగా మారింది. ఆమెను లోబర్చుకోవడానికి అనేక విధాల అమ్మాయిని ఒప్పించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మకం కలిగించాడు. శారీరకంగా ఆమెతో సంబంధం పెట్టుకున్నాడు. అమ్మాయి పెళ్లి చేసుకోమని చెబుతూ వస్తుంటే దాటవేస్తూ తప్పించుకుంటున్నాడు. చివరకు పెళ్లి చేసుకోవడానికి కులం అడ్డు వస్తుందని పూర్ణేశ్వర్ రెడ్డి అనడంతో బాధితురాలు మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పూర్ణేశ్వర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని సీఐ నాగరాజు తెలిపారు

డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యను పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



వాసవి కాలనీలో ప్రవహిస్తున్న మురుగునీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హయత్ నగర్ , మార్చి 16 : నియోజకవర్గంలోని హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ ఔట్ లెట్ సమస్య సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీ, సీటీఓ కాలనీ, ఖాది బోర్డు కాలనీ, కమర్షియల్ టాక్స్ కాలనీ, వాసవి కాలనీలలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కమర్షియల్ టాక్స్ కాలనీ, జైహింద్ పార్కు వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చుట్టుపక్కల కాలనీలకు సరైన డ్రైనేజీ ఔట్ లెట్ లేకపోవడంతో మురుగునీరు మొత్తం రోడ్ల మీద పొంగిపొర్లుతుందని తెలిపారు. ఆయా కాలనీలలో తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలన్న ఆయా కాలనీల ప్రజల విజ్ఞప్తి మేరకు దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతామని వివరించారు. ప్రధానంగా జైహింద్ పార్క్ నిర్మాణ పనులు పూర్తి చేసి ఏడాది గడుస్తోందని, కాంగ్రెస్ పాలనలో ఇన్‌చార్జి జిల్లా మంత్రి సమయం ఇవ్వనందున నిర్మాణ పనులు పూర్తయిన పార్కు అందుబాటులోకి రాలేదన్నారు. కొన్ని రోజుల క్రితం కాలనీల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పోరాట ఫలితంగానే జయంతి పార్కు ప్రారంభమైందన్నారు. చుట్టు పక్కల కాలనీల మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, అతి త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. కాలనీలలో ఎక్కడెక్కడా కరెంటు స్తంభాలు అవసరమో గుర్తించి తగిన స్తంభాలు ఏర్పాటు చేసి,స్ట్రీట్ లైట్స్ వేయిస్తామని తెలిపారు. 118 జీవో విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెండు రోజుల క్రితం తాము పార్కుల్లో పర్యటించినప్పుడు ప్రజలు కన్వియన్స్ డీడ్ లు కూడా ఇప్పించాలని కోరడం జరిగిందని, అట్టి విషయంలో తాము ముఖ్యమంత్రిని కలుస్తామని చెప్పగానే,అట్టి విషయం తెలుసుకున్న మధుయాష్కీ వెంటనే మరుసటి రోజు మార్నింగ్ వాక్ పేరిట అట్టి కాలనీ నందు పర్యటించి తాను కూడా ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్తా అని చెప్పడం విడ్డురమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని మిగతా కన్వియన్స్ డీడ్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మల్లీశ్వరి రెడ్డి, భాస్కర్ సాగర్, గుజ్జ జగన్ మోహన్, గంగని నగేశ్, లక్ష్మణ్, సందీప్, మనోజ్ వివిధ కాలనీల అధ్యక్షులు వెంకటేశ్వర్లు,నర్సింహారెడ్డి,గణేశ్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం..

వనస్థలిపురం: రక్తదానం చేయడం ఒక మనిషికి ప్రాణదానంతో సమానమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తాన్ని ప్రయోగశాలలో తయారు చేయలేమన్నారు. ఒక మనిషికి అవసరమయ్యే రక్తాన్ని మరో మనిషి మాత్రమే ఇవ్వగలడన్నారు. తలసేమియా బాధితులకు, గర్భిణులకు, కిడ్నీ బాధితులకు రక్తం చాలా అవసరం ఉంటుందన్నారు. రక్తదానం చేయడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ఇప్పటికీ చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున శిబిరాన్ని ఏర్పాటు చేసిన సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్యను ఎమ్మెల్యే అభినందించారు. మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, లగ్గోని శ్రీధర్‌గౌడ్, శివశంకర్, సునీత, సుజాత, యోగిత, యోగా శ్రీనివాస్, డాక్టర్ శూలపాణి, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో మెగా రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

యాసిడ్ దాడి ఘటనలో నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సౌత్ ఈస్ట్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాశ్

సైదాబాద్, మార్చి 16: సైదాబాద్ భూలక్ష్మి మాత ఆలయ అకౌంటెంట్ నర్సింగ్‌రావు పై యాసిడ్ దాడి చేసిన ఘటనను పోలీసులు ఛేదించారు. ఈ దాడితో ప్రమేయం ఉన్న ఆలయ పూజారి తో పాటు అతడి స్నేహితుడు మరో పూజారిని అరెస్ట్ చేసినట్లు సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాశ్ మీడియాకు వివరాలను వెల్లడించారు. ఆదివారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అడిషనల్ డీసీపీ స్వామి, టాస్క్ ఫోర్స్ డీసీపీ సాయి బాబా, సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర లతో కలిసి యాసిడ్ దాడి కేసు వివరాలను వెల్లడించారు. పూజారి రాజశేఖర్ శర్మ, అకౌంటెంట్ నర్సింగ్‌రావుల మధ్య కొంత కాలంగా అమౌంట్ కు సంబంధించిన విషయాల్లో, అక్రమాలు జరుగుతుండటంతో వారి మధ్య విభేదాలు ఉన్నాయి. హోలీ రోజు రాత్రి ఆలయంలో ఉన్న నర్సింగ్‌రావు పై షేక్ పేటకు చెందిన పూజారి రాజ్‌కోడ్ హరిపుత్ర యాసిడ్ లాంటి కెమికల్ పదార్థంతో దాడి చేసి పారిపోయాడు. నిందితుడు తన ద్విచక్ర వాహనంపై వెళ్లడాన్ని సీసీ ఫుటేజీలో పోలీసులు గుర్తించారు. అతడు వెళ్లే మార్గాలలో సైదాబాద్ నుంచి మెహిదీపట్నం షేక్ పేట లోని తన ఇంటికి వెళ్లి మార్గాల్లోనే సీసీ కెమెరాలు జల్లెడ పట్టి నిందితుడిని తన నివాసంలో పట్టుకున్నారు. రాజశేఖర్ శర్మ సూచనల మేరకే తాను దాడి చేశానని, నర్సింగ్‌రావు తో ఎటువంటి విభేదాలు లేవని పేర్కొన్నాడు. పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి మూడు ఫోన్లను స్వాధీనం చేసుకొని న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

'రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకో'

మలక్ పేట, మార్చి 16: నెల జీతాలు ఇవ్వటమే తల ప్రాణం తోకకు వస్తుందని, డీఏలు, పీఆర్సీలు ఏమి కోరవద్దని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనటాన్ని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సుభాకర్ రావు అన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్స్ జేఏసీ కోర్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇదిగో, అదిగో ఇప్పుడు ఇస్తాం, అప్పుడు ఇస్తామంటూ 15 నెలల పాటు కాలం వెళ్లబుచ్చిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ఏమి కోరవద్దని అనటం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, ఉచితాలను ప్రవేశపెడుతున్న ప్రభుత్వం, ఉద్యోగులు పెన్షనర్లు కూడా అందులో భాగమేనని గుర్తించి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తాము అధికారంలోకి వస్తే డీఏ, డీఆర్ ను చెల్లిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఆరింటి లో కనీసం మూడు విడతల డీఏ, డీఆర్ లనైనా ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని వారు అన్నారు. రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్ లను వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్లకు క్యాష్‌లెస్ ట్రీట్ మెంట్ అన్ని ఆసుపత్రులలో అమలయ్యేలా చర్యలు తీసుకొని పెన్షనర్లను ఆదుకోవాలని కోర్ కమిటీ సమావేశంలో జేఏసీ ఏకగ్రీవంగా తీర్మానించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్లు ఎం సూర్యనారాయణ, రాజేంద్ర బాబు, భరత్ రెడ్డి కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, తులసి సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పని తాగునీటి తిప్పలు

ఎల్బీనగర్, మార్చి 16: ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా తాగునీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సరఫరా కావాల్సిన నీటి కంటే తక్కువ నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు అవస్థ